బంగాళ దేశపు నిరుద్యోగమును గూర్చి ముషీరెవకర్ ఇట్లు వ్రాయుచున్నది — ఇతర స్థలముల చదువుకొన్న నిరుద్యోగుల వలె బంగాళ దేశపు నిరుద్యోగులు ఉద్యోగములు అనగా శాకరీలకై వేచియుండుటలేదు. అ కోవపట్లకుండ ప్రబోధించుట కచట ఉత్తమ వ్యక్తులు కృషిజేయుచుందురు. ఇదివరకు మేము పాంచాళ ప్రభుత్వమువారు చేసిన ప్రకటన (ఈ నిరుద్యోగుల విషయమై) ప్రచురించియుంటిమి. అప్పుడువారు పాంచాళములోని ఖరోనాపూరులో సైకిలు, గడియారము, కుట్టుపని మిషను, గామఫోనులు మొదలగువాని పని నేర్పినటుల నేడు బంగాళా ప్రభుత్వమువారు తమదేశములోని చదువుకొన్నవారిలోను నిరుద్యోగము దూరమగుటకు గొడుగులతయారుచేయుటను నేర్పుటకు వ్యవస్థపరచినది. అది ౨ మాసములలోనే నేర్వవచ్చును. అక్కడి కర్మాగారమున ప్రవేశించునపుడు "శిక్షణాంతరము గొడుగుల పరిశ్రమ వ్యాపారము చేసెదను" అని ప్రమాణముచేయవలసియుండును.

నిజరోగము

కవికొండల వెంకటరావు

౧

అయదియింక శిశిరమైన పతిభర్తృ
కింటఁదలకుప్పుకొని చక్కనొంటిగలు
మామునంబోటు పెట్టుక మొహనముగ
మల్లెమొగ్గలు సిగఁజొల్లి చల్లనీర్లు
కొలనమునంగి వేళనుగడచనెత్తు
కొనుచుఁ బోవనువచ్చి "యెండమువిరంప
వలను గాకున్నదప్పుడే వచ్చెనో యల
చైత్రమాసం" బటంచను సన్నగను
కంబుకంఠస్నానాన మందంబుగాంచె
ఏదలంచితినీచాఁక నేమొగాని
యిప్పుడరుదెంచెను వసంత మొప్పులాడి!
గల్లె యతిపర అర్థగర్త పనదేసము
న సలలితమునగుచు నీవుమతిఁగాలిపెదు
నీదు సిగిమల్లెపువ్వుల స్వాదుబుతువు,
నీవుమల్లెలీగివు నావయాగసంత
రవు సుఖీభిన! శిశిరంబుమాటవలదు

౨

"ఏనెపుడు బూర్తిగా ప్రేమొదుగాను! కొను!
చేవజీవంబునేవ వసంతావకోశ
మున్ని యున్నప్పుడే రాల్తనాకులవని
రాల్చుటలుగూడ గాదది పోల్చిచూడ
శీతకాలమాయాంబు సుస్నాతవగుట
మాడ్చుమంటి ప్రాతదళము కాలిటదొడుగు
చుండి గ్రొంజివుర్ మదశిరచంటిజాడ
లారు బయటచెలువునీటు నాడునవు
వెలికి జూంచువంతటి వెలిఁగూడ
జూడబోవు నాయందొహో! నీటుకొడ!
నేనెప్పుడుబూరి గా ప్రేమొదుగాను! విలంము
లిచినను ద్రేవ జూడుమా నిరవధివ్వా?

౩

ఎత్తువున్నా గమదో వృంసిచి నమేము
సుఖదమయోఁదుదారికే — మానిదయవి
పశువునకు శిశువునకు నాకు పశువు గాని
యెత్తునున్నవిపువ్వులు పృథ్విరాలు
మెన్నెడో! మేయుమెన్నడో వృషభమొందు?
ఎన్నడో నీ చెవిపోగల వింపుదాల్చి చూచు
కొని కుల్కులాకశాల? చూడకుంత
దలమపపెదానివన్నుట్టె కొలచుకొనుము
పువ్వుగాదుదొంగర్వంచు బొడుగుచెట్టు
నెన్నకొనజాచుట లటంచు నెన్ని నావ
గొన్నినిముసంబులాకగాడు కోమలహృది
పువ్వులన్నవి "యిప్పుడేపూయుచుంటె
మిరకనొకరెయి మామొగ్గరెు విడిచి
చంద్రికను మోచికొనలేడ వ్రజిజడి
వాన దడియలేదు శిరసిమూవలేదు
మంచుబిందొక కైవ్యాగమమ్ముగూర్చి
కొంతు గొనకడు గానేకవడిక చు
విస్తనకు నేరి యెకరైన విటపివాగ
వారలుందురెమోవన భాగమునకా
మీకునైకొదటంచని యేనుమజాచి
పూలుగిమ్మను నటమైరుగాలి గాల

౪

"ఉన్నదొకపువ్వు! చెట్టనమున్నదొకటి!
కోయకుడటంచు నానతికొండికలకు
నీయబోవుచునుంటిని నేనొకపుడు
వారలకు నందనన్ను బాపారిజాత
కుసుమ మహాయని నగుమగొంకెపిల్ల
లున్నవారలు "రాలవాయునని పెని
బాలునప్పుడేరి కొనమపూలుమేము"
అప్పుడనుకొంటివందుకే చప్పడింతే
కాక పదునవీవిడు తేకపెపుసుమము
న" వనియుదిరొయుక జారిమైవర్ధరాత్రి

౫

ఇకైపాదనమపిటివి నీవుచెట్టుకొనల,
కుడి కొనన వింధ్ల కప్పులకోమలముగ
ఏమియని పిట్ట నిన్ను? నోరెయండకొన
తునుమబిలున క్రొన్నెలాయును మిర్జు
[illegible]
[illegible]
[illegible]

నొష్టుధున్నావు, [illegible]
పాలను లవెండ [illegible]
తీవధులకప్పుడుం [illegible]
నీవు! నీవు! లలితకళీవు! తెలిసె!

౬

మనమెకప్పుడు సర్వసామాన్య విషయ
ములను నేమతీయుటలో తెలుపమంది
పెంటలోమొక్క — పెట్టరొ మరదునువది
దినదినముచూచునదిదేమి — తెల్లవారు
నటికి నొకనాదుపూచినదొ అపుడిమాల
కో దిగాటునంటివిరిచి ఖోరకి పెటు
పుష్పైదో గూడనేర్చినపట్టులేదు
క్రితపువాడుగాని మరియాక్రితపువాడు
గాని! పువుమూడమో దమనూనవరెుయ్యా
ఏమనుటలన్న నేమటుండే — సతంబు
స్నానమచ్చుటు — పువువచ్చునాయ వెలియు
చెట్టు ప్రసిద్ధిరెరు చిత్తమదిలేదు గు
రేకమచుంటినందాక ఏమొ! ఏమొ!
"కొడిజాటువంటిదయిన — కూతలేంది"

బజారుధరలు

దడ్డువైరామనుగారు

(హైద్రాబాదు ఉస్మానుగంజు)

౧—౬—౧౩౪౫ ఫ

		పల్లా 1కి రు అ ప
ఒకటి గోధుమలు		౧౩౪-౧౩౫
గోధుమలు కెలాల్యా మొ॥	,	౧౧౪-౧౨౪
బియ్యముదొడ్డువి మొ॥	,	౧౨౪-౧౨౫౭
, నానకొరాంలు క్రొత్తవి		౧౪౪-౧౪౫
డిటో పాతవి	,	౧౫॥-౧౬౪
కిచిడిసాంబారులు క్రొత్తవి	,,	౧౫౪-౧౫
, రామసాగరాలు క్రొత్తవి	,,	౧౩౪-౧౩౫
, పిసోడీలు మొదలు	,	౨౬౪-౨౬౪
కందులు పెద్దవి	,,	౯౪-౯౫
కందిపప్పు పెద్దది		౧౩౪-౧౩౫
పచ్చపెసలు	,	౯।-౯౪
పెసరపప్పు	,	౧౪౪-౧౪౫
నల్లపెసలు	,	౮౫౭-౯।
మినుములు	,	౮౭-౮౪
మినప పప్పు		౧౪-౧౪।
ఉలవలు	,,	౬౪-౬౫
జొన్నలు	,,	౮౫-౯
శిరి సెనగలు	.	౧౧-౧౧౪
సెనగలు క్రొత్తవి	,	౯౪-౯౪౭
పుప్పు	,,	౧౨౪౭-౧౨౫
తవుడు	,,	౩౫౭-౪
పత్తిగింజలు		౫౫-౬
అలచందలు	,	౮౪-
అనుములు	,	౬౪-౬౫
ఒటానాలు		౪॥-౪౫
తెల్లనువ్వులు	,,	౨౨౪-౨౨౫
బెల్లము	,,	౧౭॥-౧౧౪
ఎఱ్ఱ చక్కెర	,,	౧౪।-౧౪౪౭
తెల్ల చక్కెర సీరంకి		౧౨౫-౧౩
మదరాసు చక్కెర	,,	౧౪॥-౧౫॥
వేరుసెనగ చిన్నవి		౧౬॥-౧౭
పసుపు		౧౩॥-౧౬॥
మిరప కాయలు మొదలు		౧౮౫-౨౦౫
చింతపండు క్రొ॥ మొ॥	..	౨౦॥-౨౧౫
మెంతులు మంచివి 16 శేర్లకు	,,	౫౧-౨౪
అల్లం 12శేర్లకు మొదలు		౨-౧౪
నెయ్యి 40 శేర్లకు		౩౬౨౫-౩౮౫
పుల్లిగడ్డ పల్లా 1కి		౭౫-[illegible]
యొల్లిగడ్డ		[illegible]
వేరుసెనగనూనె 12 శే॥		౩౫౭-[illegible]
చింతపండు పా		[illegible]
[illegible]		[illegible]
[illegible]		[illegible]
[illegible]		[illegible]
[illegible]		[illegible]
[illegible]		[illegible]

త్యాగరాజు

కొండపాక కనకయ్యగారు

త్యాగరాజు నామము మాత్రము మనమును పరిచితము. కాని కర్ణాటక సంగీతపుణ్యమూర్తి యనదగిన యవతరించిన ఈ భక్తశిరోమణిని ప్రభావితులుచేసినది ? పాండిత్య జీవిత చరిత్రము లెట్టివి? యను ప్రశ్నలను అనేకులు తలంతురు.

దాదాపు వందయేబది సంవత్సరములకు పూర్వము తంజావూరుజిల్లాలోని తిరువారూరులో త్యాగరాజు అవతరించెను. ఇతని తండ్రి రామబ్రహ్మము గొప్పపండితుండనియు తెలియుచున్నది. రామబ్రహ్మము త్యాగరాజు యొక్క పుత్రుని పోషించుచుండెను. రామబ్రహ్మము కొలదికాలము తంజావూరునకు పోయి, తిరువయ్యారు అను గ్రామమును నివాసస్థలముగా చేసికొని నివసించుచుండెను. ఇచ్చటనే తన జీవితమంతయు గడపెను. రామబ్రహ్మముయొక్క మూడవ పుత్రుడు త్యాగరాజు.

త్యాగరాజు బాల్యముననే విద్యాసక్తి కలిగియున్నవాడు. బాలుడు సంస్కృతమును నేర్చుకొని వేదములను పఠించుచుండెను. పదునెనిమిదవ సంవత్సరము ప్రాయముననే జనని జనకులను పోగొట్టుకొనెను. విద్యాభ్యాసమునకు మాత్రము విఘ్నము కలుగలేదు. ఇతని నిరంతర కృషి జనసామాన్యమును ఆకర్షించెను. ప్రపంచమున సంగీతము పండితులను వారించెను. సదాశివుడు పండుజెన్నెలను వెదజల్లి ఆందకారమును బాధించుటకై కవిత్వ ధోరణి గాయక ప్రపంచమును మైమరపించెను. మానవ జీవిత సమస్యలను, ప్రకృతి తత్త్వమును, గానరుచుటకు కవితాచాతుర్యము యితడు కవిరాజుయని వెల్లడించుచున్నది. ఇతని విరచిత గానములుగాన మార్గమును, రాగ సౌలభ్యమును వలికియున్నవి.

త్యాగరాజునకు మొదటినుండి సంగీతము మెడ అభిరుచియుండెననుటకై సంశయము నులేదు. రాగతాళముల వర్ణించి సంవత్సరములోనే సంగీత విద్యాభ్యాసమునే బిరుదును బొందెను. కాని ప్రపంచమున యతడెంత ప్రశంసనీయమైన సంగీత కవిత్వ పటుత్వమును వెల్లడించియుండలేదు. అప్పుడప్పుడు ఆ పేర గాన మాధుర్యము వేలకొలది జనులను ఆకర్షించునది. అఖండ గాన సామర్థ్యమును బడసి యే యవతరించెనాయని తోచును. కాని మహాత్ములు దివ్యజ్ఞానమును దయచేయుటకు నేను యు చేయజాలరనుట సహజము.

దివ్యజ్ఞానమును పొందియుండ సమయమునకు రెండు, అఖండభక్తి మేఘములు యాతని మానస గగనము ఆక్రమించెను. దినమునకు ౧,౨౫,౦౦౦ మారులు రామనామమును జప్తించుచుండెను. రామధ్యానమునందు మున్ముందై యుండగ రాములక్ష్మణ విశ్వామిత్రులు దర్శనమిచ్చి దివ్యజ్ఞానమును ప్రసాదించి యదృశ్యులైరి.

ఆహా! పదునెనిమిదవ శతాబ్దమున సైత, కవిత, రామనామమును పొందిన గొప్పవారలలో మహాత్ములకు కులమును చూడక ప్రేరేపించు చరియించెను.

అప్పటినుండియు గానావేశమారంభించెను. ఇంతవరకు అంధకారముండిన గాన ప్రవాహవారిధి నింతటతో స్వేచ్ఛావిహారమును చేసెను. మహాత్ముడు దివ్యగాన స్వప్నముతోనే బాలకనకమయా అను సుప్రసిద్ధ కీర్తనను మొదలిడెను. నాదయోగి త్యాగరాజు కవిత్వము గాన నామస్మరణము, పాండిత్యము, భక్తి కీర్తనలు చేయుటకు వీలు గా పరిణమించెను.

కవులు విద్వాంసులు పండితులు మానవ హృదయాపుటలను కిలిలో ఏదో అసమానత్వము పొందుదురు. ఏదో దైవసందేశమును ప్రజలకు వినిపించి వారలవాక్ రంధ్రము మహత్వము, కర్తవ్యోత్సాహము, కృషి, దీక్ష, తమంతటతామే గలుగును. త్యాగరాజుమనకే. మహామహుడు సందేశమునుగూర్చియే ప్రసంగమున యిట్లు సెలవిచ్చెను. జనులను స్వేచ్ఛా సుఖమునకు దారి చూపి యాచక్రము ఆటంకము తీర్పెను. అంతియగాను. దేశీయుల మానవులకు శిశువులకు స్వోత్రము సూత్రములన్నియు బోధించెను. అఖండమైన మనకు ఎయిలాడైను. గాన కళాలక్ష్మిని అలంకరించి, నూతన మార్గములతో ధ్యానాలాలకించెను. స్వార్థపరుల స్వప్రయోజనమును పరిమార్చి గా చెంగను. కొంకలి యుగమునకు త్యాగమును బోధింప నుద్యమించి, శ్యాగి త్యాగరాజు త్యాగరాజ తత్త్వ మార్గానువర్తుల శిష్యులుగా చరించిరి. తరంగములందు తేలియాడించుచుటో తృప్తి సిద్ధింపక, జనసామాన్యమునకును శిష్యులను బోధించు చిరునవ్వు బాలుడు.

త్యాగరాజుయొక్క వ్యాపకమునకు గానము వలన వారలకు త్యాగరాజు ప్రశంసించుటకై జనాభిప్రాయమేర్పడెను. ప్రారంభమున ఒక సన్యాసి యను గచ్చి త్యాగరాజును యితని గానము వినెను. త్యాగరాజు సన్యాసి సంతతియు సత్కరించి గౌరవించెను. సన్యాసి యనుమతిని పొందెను. "కారా" గానమువంటి నీకు నివాసముండ నలయబోడు. ఈ పుస్తకము "సద్గుణము" అని అద్వతీయముగా త్యాగరాజు నాను యిట్లు నిరాకారుడై యుండెనన్నది. నాటకము పుట్టినది నారదమహామునియే. స్వప్నములో నువదిటి చేసే సన్యాసియందు నిమ్మనందర్శించితినియు, గానసాగరమును పొత్తమును ఒసగి గాన కళాలక్ష్మి నలంకరించి, "గాన మహాత్మ్యము చే జనుల నాకర్షింపుము" అని నా సందేశము" అని అదృశ్యుడాయెను. ఉదయమున మేల్కాంచి త్యాగరాజు గాత్రమును ఒసగుట కారంభించెను. గానదార, రాగ ప్రవాహము, వర్ణింప నేరరు. యిట్టి త్యాగరాజే యవతరించలేయును, అంతేకాదు త్యాగరాజు యనతలంచిన సంగీత ప్రజలు గాన ప్రపంచమున ఆవిర్భవించిన మరవ నూతన శైలి ప్రకాశ పుస్తకమున ప్రాయడియుండుట త్యాగరాజునకే వినయము యోగులకే శిక్షణము గావలయును. సులభ వేదసూత్రములకు వారదీయుటే నా దివరిపాట.

త్యాగరాజుయొక్క అనేకమంది శిష్యులు, కవులు, సంగీతవిద్వాంసులు, ధర్మకర్తలు, తర్కశాస్త్రపండితులు, వేదాంత వేత్తలు, వివిధశాస్త్రజ్ఞులు పెక్కండ్రు, పురుషులు, స్త్రీలు, పసిబిడ్డలు, పెద్దలు, వేయేలమ్మంగ కుమాగూడి మహామహాయని గాన మాధుర్యమును గ్రోలుచుండి నాగుల యవకతించెనని కొనియాడిరి. అట్టిమహాత్ముడు యొక్క ఈశ్వరభక్తిని త్యాగరాజు ప్రపంచ నాట్యములతో సత్కరించెను. రాజుల సంబంధము, రాజుల నాశ్రయించలేదు. కూర్చుండలేదు. త్యాగరాజు స్వతంత్రుడై జీవనయాత్ర సాగించినవాడు. అమాయకునలే నిజముగ త్యాగరాజు ప్రగల్భముని గౌరవించుచుండెనని యతనికి సమములేదనియు నుడువుచున్నది.

కొలము గడిచిన కొలది వృద్ధాప్యమేర్పడెను. దేహదియును సంవత్సరముల ప్రారంభమును జీవిత నాటకమును ముగియుమని త్యాగరాజు యెరిగినయెయుండెను. ఉదయము స్వప్నములో సకరుడి "పత్రా" యనునది కేకవేసి జనంబుల శ్రేష్ఠ కాపలకాయంచినది. పదిరోజుల పాట్లలో ముక్తినియున్నను అని సందేహించి యుండెను. త్యాగరాజు రెండవ దినము ఆ సందేశము నిజమైనదియుండెను. పదిరోజులు ప్రార్థనలు చేసెను. రెండవ స్వప్నములో వచ్చినచ్చి జీవనయాత్ర పూర్తిగావచ్చినది. స్వర్గము నలంకరించ సంసిద్ధముగ, అని పలించిన నాటి ప్రజలకు దినములు, శిష్యులు, యెల్లరు గానమును ఆలకించుచుండిరి. దూరమునుండి యు ప్రజలు వచ్చిరి. ఇదియే జీవిత నాటకము ప్రారంభము అవసానకాలమునందు వీరుతోలేరు, శిష్యులు గానమొనర్చుచుండిరి— పండితులు వేదములు పఠించుచుండిరి, భక్తులను జనుల సల్పుచుండిరి. యెల్లరు ఈశ్వరధ్యానమందు మున్ముందై యున్నారు. త్యాగరాజు పరమాత్మలో లీనమైపోయెను.



శాస్త్రిగారు:— సోమయాజులుగారు, చూచారా? సబ్బు, పొట్లాలలోకూడా బహుమానాలు పంపుచున్నారు.

సోమ:— యేంసబ్బు యేది చూడనీ.

శాస్త్రి:— యిదిగో

సోమ — యిదా, యింకేం, జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్యమెందుకన్నట్లు. యీ చాంద్ బీబీ సబ్బును, దాని ఫలితాన్ని యెరగని వారెవ్వరు?

శాస్త్రి:—అయితే, మీరెవరకు చాంద్ బీబీ వాడేరా

సోమ:—నేను చిరకాలము నుంచి చాంద్ బీబీనే, దీన్నే వాడుతున్నాను.

శాస్త్రి—అయితే, మీకేమైనా బహుమానం వచ్చిందా?

సోమ.— అహా యూడుసార్లు బహుమతి రూపాయిలనోట్లు, రెండుసార్లునూరురూపాయిల నోట్లువచ్చాయి

శాస్త్రి—అయితే, పొట్లము చించేటప్పుడు జాగ్రత్తగా చింపాలి.

సోమ.— నిజమేనండి లేకపోతే, ప్రజలు బుసకొట్టి పాడైపోతుంది

మాకు అనేకులు ఏజంట్లు కావలయును.

దౌలత్ సబ్బు ఫ్యాక్టరి.
దారి ఒజా, సికింద్రాబాద్.

మన శాసనసభాచర్యలు

(స్వకీయవిలేఖరి)

హైదరాబాద్ (దక్కన్) ౨౧ పర్వర్డి ౦౯ సన్ ౧౩౫౫ ఫ. శనివారము నాడు ఉ॥ ౯ గంటలకు శాసనసభామందిరమున సభ సమావేశమైనది. రాజకీయవిద్యాశాఖలమంత్రియగు నవాబ్ మెహదియార్జంగు గారధ్యక్షత వహించిరి.

హాజరి

మనశాసన సభాసభ్యుల మొత్తము సంఖ్య ౨౦ కదా. వారిలో ౧౫ గురుసభనలంకరించిరి. వీరిలో ౧౧ గురుఅధికారసభ్యులు: ౪ గురుఅనధికారులు. ఈరెండవవారిలోఇద్దరు వకీళ్లప్రతినిధులు, ఒకరు నిగమప్రతినిధి, ఒకరు ఆసాధారణ సభ్యుడు.వకీళ్ల ప్రతినిధులు: వినాయకరావు విద్యాలంకారుగారుఎల్ ఎల్ బారిస్టరు, అక్బరలీఖాన్ బారిష్టరు, నగరపాలకపక్షమున సేఠుపన్నాలాలు గారు, అసాధారణసభ్యుడు డా॥ ఫ. వామన నాయకు గారు.

అంగీకరింపబడిన శాసనము

ఇదివరకు చిత్తులుగానుండి నేటిసభలో అంగీకరింపబడిన శాసనములు నాలుగు. ఫౌజారిజాబితాసవరణలు రెండు పారసీజాతివారి వారసత్వపుశాసనము ఒకటి: నగులశాసనముయొక్క సవరణశాసనము ఒకటి: మొత్తము నాలుగైనవి.

ప్రవేశపెట్టబడిన చిత్తులు

(౧) "రికార్డు అఫ్ రైట్సు" అనుదానిని పండితనారాయణరావుగారుబి. ఏ. నాజం ఆ ఖ్యాతుమాలశాఖ పక్షమున ప్రతిపాదించిరి. దీనికిపలువురు ఆమోదము తెల్పిరి. (౨), (౩) ఉనతవ్యాయస్థానశాసనము సవరణలురెండు నవాబుజివజ్ యార్జంగు (న్యాయమూర్తి) గారు ప్రతిపాదించిరి. ఆమోదింపబడినవి: (౪), (౫) ఇవిరెండునుకంపెనీలశాసనమునకు సంబంధించినవి. మొదటిసవరణ, రెండవదిస్వతంత్రముగు చిత్తుశాసనము. వీనిని ప్రతిపాదింపవలసిన నవాబ్ రయీసుయార్జంగురాకుండున శాసనసభాకార్యదర్శియే ప్రతిపాదించి ఆమోదముబడసెను (౬) హుండీలనుగురించిన శాసనముయొక్క సవరణ... నవాబుఫఖరుయార్జంగుగారు (శాసనసభాకార్యదర్శి) ప్రవేశపెట్టి ఆమోదమును పొందెను (౭) దివానీ జాబితాలోని ౨౦౭ఉదఫాలో సవరణకొరకు ప్రతిపాదన మౌ. ఖలీలుజ్జమాన్ సా॥ ది. ఇదియు ఆమోదింపబడినది.(౮) పురపాలకసంఘ శాసనములో సవరణకొరకు ఉద్దేశించినదానిని రాజకీయశాఖా కార్యదర్శియగు నవాబ్ హుసేన్ నవాజ్ జంగు బహదరు ప్రవేశపెట్టెను. ఆమోదింపబడినది. ఇది నగరములోని వీధులకును రోడ్లకును పేర్లుపెట్టు అధికారము పురపాలకసంఘమునుండి తీసివేసి ప్రభువుగారి కిచ్చునట్టిదని గోలకొండపత్రికా పాఠకులకు జ్ఞాపకముండవచ్చును. [౯] మైనరుల సంరక్షకత్వ శాసనమునకు సవరణ శాసనమును నవాబ్ జుల్ఖదర్జంగు బహదరు రానందున శాసనసభా కార్యదర్శియే ప్రతిపాదించి ఆమోదము సంపాదించెను. [౧౦] నవాబ్ ఫఖర్ యార్జంగు బహదరు నాజెము [సికోకా]లశాసనమునకు సవరణప్రతిపాదించెను. ఆమోదము లభించినది. [౧౧] జనులభూమిని ప్రభుత్వము వారు తీసికొనుటను గురించిన శాసనమునకు సవరణచిత్తు. మౌ. అక్బరలీఖాను బారిస్టరుగారు ప్రతిపాదించిరి. కాని తక్కిన సభాసదులు దానిని బాగుగా చదువుటకు తగిన అవకాశము లభించనందున రాబోవుసభలో ప్రతిపాదించవలయునని తీర్మానింపబడినది. [౧౨] సువ్వాందర్ వకీళ్లకు రెండువేల విలువగల మొకద్దమాలలో పనిచేయుటకు అధికారము కలిగించుటకై తేబడిన వకీళ్లశాసనముయొక్క చిత్తు వామన నాయకుగారివలన ప్రతిపాదింపబడెను. [౧౩] వడ్డీ అప్పులనుగురించిన శాసనపు చిత్తును అక్బరలీఖాన్ సా॥ ప్రతిపాదించెను. దానికి పలువురు సభ్యులు ఆమోదమును తెలిపిరి. కాని సేటు పన్నాలాలు గారును, వినాయకరావు విద్యాలంకారు ఎల్.ఎల్.బి. బారిస్టరుగారును అనవసరమని వాదించిరి. కొందరు సభ్యులు దీని నాలోచించుటకొక ప్రత్యేక సంఘమును ముందుగా ఏర్పరుపవలయునని సూచించిరి. అయినను మొత్తముమీద అదియు ఆమోదింపబడినది.

పైవానిలో [౮], [౧౦] రెండుతప్ప తక్కినవన్నియును ఉపసంఘము [సెలెక్టుకమిటీ] కప్పగింపబడినవి. ఆరెండును ఉపసంఘమున కప్పగింపవలసిన పనిలేకుండయే ఏకగ్రీవము పూర్ణాంగీకారము పొందినవి. ఇవిముందు మ.ఘు.వ. ప్రభువుగారి అంగీకారము పొంది శాసనములగును. తక్కిన ఉపసంఘమువారివలన బాగుగా పరిశీలింపబడి ప్రజాభిప్రాయమునకై జరీదాలో ప్రకటింపబడిన మీదట మరల మహాసభలో పెట్టబడును.

సుమారు ౧౦. ౧౧ వేళ సభ ముగిసినది.

ఇటీవల జరిగిన కేంద్ర హరిజన సేవకసంఘ సమావేశము

స్థానికసంఘాధ్యక్షుని సందేశము

హైదరాబాదులోని హరిజన సేవకసంఘాధ్యక్షులగు మ॥రా॥ శ్రీ రావి నారాయణరెడ్డీ గారు, ఢిల్లీలో జరిగిన కేంద్రసంఘ సమావేశమునందు పాల్గొని ఇప్పుడే తిరిగివచ్చి ఈ క్రింది సందేశమును ప్రకటనార్థ మొసగియున్నారు.

సంఘముయొక్క అవసరమునందును, కార్య నిర్వహణమునందు నొక ప్రత్యేకమగు నభివృద్ధి జరుపబడినందున కేంద్రసంఘపు సమావేశము నిశ్చయముగా చాల ముఖ్యమైనది. రాష్ట్రీయ సంఘము లన్నియు మిక్కిలి కృషిసల్పినందున ఈసంవత్సరము హరిజనుల విషయము నెంతేని పని జరిగియున్నది. కార్యమునందు ముఖ్యముగా విద్యనుగురించిన యభివృద్ధియే ప్రత్యేకలక్షణమై యున్నది! కాలేజీలోని ౧౧౭ గురు విద్యార్థులు సుమారు ౧౭౦౦౦ రూప్యముల విద్యార్థివేతనములు పొందుచున్నారు: ఈ సమావేశమునందు హరిజన విద్యార్థుల కళాశాలా విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాముఖ్య మొసగబడినది. ౧౫౦౦౦౦ రూప్యములు రాబోవు డిసెంబరు మాసమునకును సమకూర్చబడవలసి యున్నవి. కేంద్ర సంఘాధ్యక్షులవారు స్వయముగ తామే సంఖ్యలో సగమువరకు సమకూర్చుటకు ముందుకువచ్చుట చాల ప్రోత్సాహకరముగ నుండెను.

ప్రచారముయొక్క అవసరము ప్రతినిధులచే గుర్తింపబడి కేంద్ర ప్రచారక సంఘస్థాపనను గురించి యొక ప్రస్తావన మంగీకరింపబడినది. కొలదివ్యయముతో మాత్రమే సంఘము ఆంగ్లేయభాషా పత్రికలతో బాటు దేశభాషా పత్రికల మూలమునను హిందూ జనుల దృష్టికి బోగలదు. ఈపద్ధతివలన నేపిచేయుట కవకాశములు తనంతట వృద్ధియై హృదయ పరివర్తనము విషయమున చాల లాభము గలుగగలదు.

ఐనను సభయొక్క నిజమను విజయము దేవాలయ ప్రవేశమును కార్యరూపమునకుంచు బాధ్యతను సంఘముచే నంగీకరింపజేయు శ్రేయము మాకేరళరాష్ట్ర ప్రతినిధులకే లభించినది. కేరళదేశములోని హరిజనులు విద్యావిషయములందును ఇతర విషయములందును ఇతరప్రాంతములలోని హరిజనసోదరులకన్న ఎంతో నీతిలో నున్నారు. కావున తమమతపు దేవాలయములందు తామే ప్రవేశించుటకు నిరాకరింపబడినందువలన గలుగు నవమానమునందలి కాఠిన్యమును గుర్తించియున్నారు. ఈభావోద్రేకము యెంతవరకు విజృంభించినదనగా నిశ్చయాత్మకముగా వారి యాత్మగౌరవమును తృప్తిపరచుట కేదేని చేయబడనియెడల డా॥ అంబేడ్కరుగారి యుద్యమముతో దులమాగు నొకానొక యుద్యమమును కేరళమునందు బయలువెడలుట కవకాశముగలదు. ఎన్నియో అమానుషపు గారణములలోగూడ హిందూ మతమును విడువని లక్షలకొలది హరిజనులు దీనివలన హిందుత్వమును విడువవలసివచ్చును.

అస్వచ్ఛమగు నాచారములు, బీద గృహములు, అవిద్య మున్నగువిషయములు హరిజనులను జాతిహిందువులతో సమానముగ జూడబడుటయందు దాటంకములను గలుగజేయుచున్నవి. హరిజనులయార్థికాభివృద్ధినివిడచి విద్యావ్యాపనమునుగురించిన ధోరణి యంత యుపయోగకరమైనదగానటు లనుభవమువలన దెలియుచున్నది. అందువలన హిందూ మతమునందుండు యీ లోచపుండును కుదుర్చవలయుననిన సంపూర్ణహృదయ పరివర్తనమువల్లనే కుదుర్చబడగలదు. సంఘముచే నేదకంగీకరింపబడిన తీర్మానమును జూచినచో నది యీసమస్యయొక్క ప్రాముఖ్యతను, అగత్యమును గమనించినదని తెలియుచున్నది. గాంధీగారి సలహాతో కార్యకారిణీసభవారు తగినమార్గము నవలంబింపవలయునని కోరబడిరి. విజయమునాచేకొనుటకు నిశ్చయించియున్న వారియందే యీ యుద్యమము నాయకత్వమున్నది. హిందూమతమును వ్యాళ్లనుండియో బాధించుచుండిన యీపిశాచమునుండి భగవంతుడు దానిని తప్పించుగాక!

ఆంధ్రులకు

80 లక్షల నైజాం రాష్ట్రాంధ్రుల అభివృద్ధికి ముఖ్యసాధనము గోలకొండ పత్రిక పోషణము.

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

Vol. 10. | Thursday 5—3—1936 | No 83

ప్రాచీనపురాణకాలములో, నేను విశేషముగ వాడుకయందున్నట్లు "తండ్రిహక్కు" గాక, "తల్లిహక్కు" అధికముగ వాడుకలో నుండెను. దానినిగురించి చెప్పుచు. బేకోఫన్ గారు అది చరిత్రకందని కాలములో వివాహమనునదిలేక, స్త్రీపురుషులందరికిని సమానమైన సొత్తుఅని తలచుచుండు ఆచారమునుండి పుట్టినదనుచున్నారు.

ఈఆచారమున స్త్రీ పురుషునికి నిజముగా స్వామినియైయుండెను. సంతతిప్రస్తారముతల్లినిబట్టే వ్యవహరించబడుచుండెను. ఆస్తికి హక్కుకూడా తల్లిద్వారానే ఇతరులకు సంక్రమించుచుండెను. బహుశా దీనికి కారణము తల్లికిని బిడ్డకునుగల అతిసమీప సంబంధమై యుండవచ్చును, అంతదగ్గర సంబంధమువలననే కాబోలు, బిడ్డ పెరిగినప్పుడుకూడ భోజనవిషయములో సంపూర్ణముగ తల్లిపై ఆధారపడి యుండెను. కొందరు అప్పులు బిడ్డ తల్లినుండి వేరుపడుటకు అనుకూలపరిస్థితులు వచ్చునంతవరకు తల్లిపాలు త్రాగుచు నేయుండె ననుచున్నారు; కొందరుబిడ్డలు ౧౫యేండ్లవయస్సు దాటునంతవరకుకూడ ఈవిధముగనే జరుగుచుండెనట. వివాహములోని విలువను గ్రహించుటకు ముఖ్యమైనదిఅగు తండ్రి పని చాల కొద్దిగా తెలిసియుండెను. బిడ్డలుపుట్టుటకు భౌతికములు కొనివియు నైతికములునగు కారణములు కల్పించ బడెను. బిడ్డలుపుట్టుటకు స్త్రీపురుషసంయోగము అవసరమనుసంగతి తరువాత ఎంతకాలమునకో గాని తెలిసికొనబడలేదు.

ఆకాలములో స్త్రీ తన పుట్టింటివారితో నివసించుచుండెడిది. పురుషుడు ఆమెతోకూడ నివసించుచుండెడివాడు. ఆస్తికి ఆమె యే యజమానిని. పురుషుడు నిర్జీవమగువస్తువువలె భావించబడెడివాడు. పలుమారులు పురుషుడు స్త్రీయొక్క క్రూరకృత్యములకు బలియగుచుండెను. కొన్నిపాటులు ఆమె సోదరినియెడ ప్రేమ జూపుచు మగనియెడ ద్వేషము చూపుచుండెను. ఒకేతల్లికడుపున పుట్టినవారుకానిచో, ఒక తండ్రివలన పుట్టినబిడ్డలలో ఒకరినొకరు పెండ్లిచేసికొనుటకు ఆటంకములేకుండెను.

స్త్రీయే స్వయముగా ప్రేమించవలసినదే కాని పురుషునికి స్వాతంత్ర్యము లేకుండెను. ఆమె పురుషునుండి కట్నము కోరుటయే గాక ఆపురుషుడు తనయందు భక్తిగలిగి యుండగలడను వాగ్దానమునుచేయుట నిర్బంధమైయుండెను. పురుషుడు వివాహమైన స్త్రీకంటె వేరొకతెను ఎవతెనైన కామించినాడో—ఇక వానికొసగబడుశిక్ష ఇంతింతకాదని చెప్పలేము ప్రమాదాలు. స్త్రీల కాలిక్రిందనేల్లవలె బ్రతుకవలసియుండెడిది. గోరోస్ అను జాతివారలలో యువతులు పురుషులను కట్టుకొనితీరవలెనను నిర్బంధముండెను. పురుషుడే, ఏదో కర్మముచాలకనో లేక అతిమాపాపముంటువో చూడవలెనను, పతూహాలముచేతనో, స్వయముగా స్త్రీని ప్రేమించుటకు పోయినచో అతనిని "పిరికివాడ"వలెమునకై శిక్షించుట వాడుకయై యుండెను.

ప్రాచీనాగ్నేయసీమలలో బుద్ధిపూర్వకముగా వ్యభిచారము చేయువారు లేకుండిరని తలచుచున్నాడు కాని పాశ్చాత్యదేశీయుల శాస్త్రజ్ఞుల పాతివ్రత్యవిషయములో చరిత్ర మరిదము కథ చెప్పుచున్నది పాశ్చాత్యులలో బహుభర్తృత్వము సాధారణముగ నుండుండెను. ప్రస్తుతము [illegible]

ఎవరుముఖ్యులు—

స్త్రీయా పురుషుడా

దేశీయులకు స్త్రీలు ఎప్పుడుగాని వివాహసంబంధమును పవిత్రముగా పెంచియుండలేదు. మరియు స్త్రీలు వ్యభిచారము చేసినను, అది పణలేకుండెడిది. కొన్ని వేళలందు వ్యభిచారము మెచ్చుకొనబడుచుండెడిదికూడ. స్త్రీకి తనకు చాల అందముగలవాడనిచో ను పురుషునివలన ఆపురుషుడు నుల్కి—యైనను సైర్మలిక్కి—యైననుసరే, బిడ్డలనుకనుటకు హక్కు—ఉంటుండెను.

ఈజిప్టులో స్త్రీలకు ఏకపత్నీవ్రత నిర్బంధము లేకుండెనని అనేకులు ప్రమాణచారిత్రకులు తెలుచుచున్నారు. పతికంటె యితరునివలన పుట్టిన బిడ్డలు ఆకాలములో ఏవిధమువనగాని పతివలన పుట్టిన బిడ్డలకంటె నీచులని ఎంచబడియుండలేదు. మహమ్మదీయులు తెలియనివానికాలములోకూడ అరబ్బీ స్త్రీలు బహుభర్తృకలైయుండిరి. మహమ్మదు ఒకప్పుడు ఒకస్త్రీకి పెండ్లిచేయ సంకల్పించినవని వింటిని, ఆమె స్త్రీకి ఎంతమంది పురుషులైనను ఉండుటకు హక్కు—గలదని జవాబిచ్చినట్లుగా కర్నల్ తెల్పినాడు.

ఈశాన్యీయులలో, భార్య భర్తకంటెకొంచము ఎక్కు—వ వయస్సుగలదిగా నుండెను. తరువాత యువకుని అతనితల్లి అతనికంటె పెద్దదైన ఎవతెతో ఒక స్త్రీకి ఇచ్చి పెండ్లిచేయుచుండెడిది. పెండ్లికుదుర్చుటలో పురుషుని అభిప్రాయము నడుచుటకేలేకుండెడిది. తల్లియే సర్వాధికారముగలదై యుండెను.

ఆ కాలములో ఆచారముననుసరించి అతిపేదలేని సందర్భములందెల్ల స్త్రీలతోపాటు పురుషులకును అంతఃపురము లుండెడివి. అంతఃపురముల యజమానులు స్త్రీలైనను పురుషులైనను వారలవరసలమూలముగా పోలికనుండి వివాహానికి కలుగబడును. నీగ్రోజాతులచే ఏర్పరచబడిన పురుషుల అంతఃపురముల వర్ణనలలో పాశ్చాత్యప్రభువుల అంతఃపురములతో పోలికలు కనబడుచున్నవి. కెంటజీలోకూడ అధికారముర్యాని యోగము ఒకటే విధముగనుండెను. నీగ్రోజాతుల తెమక్కినమైన ఏ పురుషునిగాని పట్టుకొని తమ అంతఃపురములకు చేర్చుచుండిరి. అప్పుడు ఏదురు తిరిగిన పురుషులకు మరణదండనయే గతియగుచుండెను. అంతఃపురములలోని పురుషులకు స్వాధీనతయే కాని ప్రియుల స్వాతంత్ర్యములేకుండెను. వారలు తమ ప్రాణముల తప్పవేయు స్త్రీలను చూచుటకు వీలులేకుండునట్లు స్త్రీ సంచారములేని చోట ఉంచబడుచుండిరి. వారలు బైట తిరుగునపుడు ఆయుధధారులను భటులు అనుసరించుట వాడుకయై యుండెను : ఆ సమయములందు వీధులలో స్త్రీలెవరుగాని లేకుండునట్లు ఏర్పాటు చేసెడివారు. ఏషియాయందు స్త్రీ తనపాటునకుగాని పోషించుటకు చేయగాని, [illegible] సంస్కారములు [illegible] అంతఃపుర [illegible] పాశ్చాత్య [illegible] స్త్రీల [illegible] ప్రాచీన [illegible]

స్త్రీల అంతఃపుర విషయములలో పైచెప్పినటువంటికట్టుబాట్లు లేకుండెను : ఇంతకును భేదము ఒకచోట అంతఃపురముండుటవలన స్త్రీలు ఇంకొకచోట పురుషులు ఎప్పుడైనను పారశీక ప్రభువుయొక్క అంతఃపుర స్త్రీలు ఒక పట్టణములోనుండి పోవలసివచ్చినచో, ముందుగా వీధులలో పురుషులెవ్వరుగాని లేకుండ చేయబడెను.

"తల్లిహక్కు" కాలములోకూడ దంపతులలో ముఖ్యులుగురణించినప్పుడు గమనించబడు ఆచారములుకొన్ని (ఉదాహరణకు భారత దేశములోనిసహగమనాచారము) ఉండెను. అస్సీరియులలో పూజారివృత్తిగల స్త్రీలభర్తృయ భార్యలతో సహగమనము చేయవలసియుండెడిదని జేకబ్ గారు తెల్పుచున్నారు ఈఆచారమునుగూర్చి అభిప్రాయములున్నవి. ఇదిగృహస్థ క్రమములో పురుషుడుగాని స్త్రీగాని తమతమకాలపు ఆచారములను బట్టి నిరంతరముగ ప్రవర్తించుటవలన పుట్టినదని చెప్పవలసియుండును.

ఇప్పటికినిను మెల్తాలోకొన్ని కొండజాతులవారలలో ఒకేతండ్రికిపుట్టిన బిడ్డలలో ఒకరొకరు వివాహము చేసికొనవచ్చునుగాని ఒకతల్లికి పుట్టినవారలలో [illegible] చేసికొనరాదు. పుట్టిన బిడ్డలు తల్లివద్ద చేయుదురు. తల్లియే తనసోదరులతోకలిసి పెంచి పెద్దవారలుగా చేయుదురు. ఆస్సాములో ఇప్పటికిని ఇట్టిఆచారములుగల కొండజాతులవారలవియు, వారలలో పురుషులుగాక స్త్రీలేవివాహములయందు స్వాతంత్ర్యముగలవారనియు జేకబ్ గారు చెప్పుచున్నారు. స్త్రీ తేమించినపురుషుడు ఎదిరించుటకు శక్తిలేనంతయు వినియోగించి సాధించవలసి యుండును, అయినను మరల తొలగింపబడినచో అతనిని అతనితల్లిదండ్రుల [illegible] (ఈపద్ధతులు ఒకొక్క—క్కప్పుడు అవివాహమాత్రముకే గర్భాధానమందిరము చేర్చబడును పురుషుడు స్వయముగా ప్రేమించినట్లు స్త్రీల సౌందర్యమును సుతించవలసి, ఆకాలమున స్త్రీల తామున్నేమించిన పురుషుని అంతవరకు తమమలవు అనితమగుచుంటిమచుండిరి సరే, తమకేకేలురా, నీకుమలుకేకలురా అని స్త్రీపురుషులపై వలపులుపడుట అచారమై యుండెను.

కాని నేటికాలములో, మనభారతదేశము లోపల పురుషులసర్వాధికారముక్రింద రెండు విధములఆచారమున్నది; అనగా స్త్రీలకొకపద్ధతి పురుషులకు మరియొకపద్ధతి ప్రకృతిపురుషునికి ఒకతరిమిభార్య యుండవలెనుధర్మమును [illegible] పంపుటకుంతయు, అంగీకరింపబడినపద్ధతి [illegible] ద్వంద్వనీతి [illegible] ఉండుటవలనేయిట్టి [illegible]

[illegible]

కంటె స్త్రీలకుఎక్కు—వస్వాతంత్ర్యముఉన్నది ఇక్కడ స్త్రీలకునన్న ప్రతిబంధము పేరినవది.

ప్రభుత్వవ్యవహారములలో పురుషునిదేపై చేయిఅయినచో పురుషుడును, అట్లుకానిచో స్త్రీయును రెండువారికి లేనిహక్కు—లను స్వాతంత్ర్యమును తామేకుర్తగా ఉంచుకొందురు.

ప్రథమసంయోగమునకు ముందు అత్యతలింగత్వము గొప్పదిగాఎంచబడుటకును కారణము స్త్రీపురుషులలో ఎవరొకరి నిరంతరాధికారమే.

కామ సంబంధ విషయము పైన మాత్రమే ఏక ప్రియభక్తిభావము ఆధారపడియున్నది. ఇతరవిషయములలో నైతిక సంప్రదాయము అన్నియు అధికారము చెలాయించువారినిబట్టియే ర్పడుచున్నవి. అనగా, ఈ ప్రకారము చేయవలెనని ఆజ్ఞాపించుహక్కు— రాజ్యాధికారముగలజాతియందే ఉండును.

ఎప్పుడుగాని అధికారముగల జాతి తమసౌకర్యార్థమై వధూవరుల వయోనిర్ణయము చేయు హక్కు—ను సాధించుచుండును. ఈ హక్కు—యొక్క— అములులో ఎప్పుడుగాని అధికారము వహించుచున్న జాతిలోని వారలు లోబడియున్న జాతివారలలో తక్కు—వ వయస్సుగలవారలనే పెండ్లియాడుట జరుగుచుండును. వాస్తవములో నైతిక వధూవరుల పరిణామము జీవశాస్త్రము, మానసశాస్త్రముల ప్రమాణములనుబట్టి జరుగవలసియుండును. ఇండియాలోను, బర్మాలోను ఇరువురి వయస్సులలో ౧౦-౧౫ ఏండ్లభేదము కనబడుచున్నది. అయినను ఇటువంటివిషయములో నిష్పక్షముగా ఆలోచించవలెనని దేవరుగా పెండ్లాడవలెననుటకు లేదు దానిని భరించుట. ఈ బాధ్యత ఎల్లప్పుడును అధికారముగలవాడు లేక కలది భరించబడుచున్నది. ఉదాహరణార్థము, ఈజిప్టులో పెండ్లిచేసికొన్నవానిని భరించవలసినదను నియమము స్త్రీకి మాత్రమే ఉండెను.

పురుషుల రాజ్యములో ఏగుణములు పురుషలక్షణములుగా పెంచబడునో, ఆవే గుణములు, చరిత్రకారులు కవులు చెప్పినవనుకూడుచో, స్త్రీల రాజ్యములో స్త్రీయొక్క— ప్రత్యేకలక్షణములుగ భావించబడగలవు. ఉదాహరణార్థము భార్యభర్త చెప్పినట్లు వినవలెనను నియమము పురుషుడు చెప్పినను వినుట స్త్రీ లక్షణమైనప్పటికిని ఈ వివాహమే స్త్రీ యొక్క— అధికారముగల రాజ్యములో జరిగినచో మరల ఆదేశ 'పుట్టినచోటు' అను మాటయొక్క— భావముకూడ అధికారవర్గము వారినిబట్టి మారుచుండును 'తండ్రిదేశము' అని చెప్పినప్పుడు పురుషుని ఆధిక్యత అర్థమగును 'మాతృదేశము' అని చెప్పబడినపుడు స్త్రీయొక్క— ఆధిక్యత అర్థమగును ఇంగ్లాండులో 'నా దేశము' లేక స్వదేశము అని నపుడు స్త్రీ పురుషులుసమస్థితియే అర్థమగును, జేకబ్ ఇదియె సమానమే అని అర్థమగును.

అధికారము స్త్రీలకుండి పురుషులకు [illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Press, Hyderabad. Editor K. Balakrishna Reddy